
# నష్టోదయం

డి. కామేశ్వరి



మునిసిపాలిటీ వాళ్లు రోడ్డుమీద ఊరకుక్కల్ని పట్టుకుని వ్యానులో పడేసి తీసుకొచ్చినట్టు, ఓ డజనుమంది ఆడవాళ్లని పోలీసు వ్యానులో కూలేసి కోర్టుకి హాజరుపరచడానికి తీసుకొచ్చారు పోలీసులు. బిలబిల్లాడుతూ డజనుమంది అమ్మాయిలు... అమ్మాయిలనాలో, ఆడవాళ్లనాలో....


పదమూడేళ్లనించి నలభై ఏళ్లవరకు వున్న వాళ్లంతా వ్యాను దిగారు. పోలీసులు పట్టుకుని వ్యానులో తెచ్చిన ఆడవాళ్లంతా దీనంగా, తప్పుచేసి తలలు దించుకున్న ఆడవాళ్లలా ఏం లేరు. వాళ్లంతా నవ్వుకుంటూ, పరాచికాలాడుకుంటూ ఏ విహారయాత్రకో సరదాగా వచ్చిన వాళ్లలా వున్నారు. మాకిదంతా అలవాటే అన్నట్టు, సిగ్గు, బిడియం మా శరీరాల్లోంచి ఎప్పుడో తప్పుకున్నాయి. తప్పు, పాపం, నీతి, నియమాలన్నలాంటి మాటలన్న మా మనసుల్లోంచి ఎప్పుడో తుడిచేశాం, బాధలు, శిక్షలు, కాసులు, కోర్టులు, జరిమానాలు వాళ్ల నిత్యజీవితంలో కాలకృత్యాలంత సహజంగా యిమిడిపోయాయి అన్నట్టు నిర్వికారంగా వున్నారు. అవమానం, బాధ ఆకలి కంటే ఎక్కువ కాదు సుమా అని వాళ్ల అవతారాలు చెప్తున్నాయి. వాళ్లంతా కడుపులో చల్లకదలకుండా కాపురాలు చేసుకునే యిల్లాళ్లు కారని మొహాలు చూసి చూడగానే ఎవరన్నా చెప్పొచ్చు. అలా అని పోనీ మగాడ్ని ఆకర్షించే అందచందాలున్న వాళ్లంత కంటే కారు. వాళ్ల మొహాలు వడిలిన వంకాయల్లా వున్నాయి. వాళ్ల శరీరాలు ఎండిన బీరకాయల్లా గరుకుగా మొరటుగా వున్నాయి. వాళ్ల కనుగుడ్లు జీవం లేని గాజుగుడ్లలా వున్నాయి. వాళ్ల పళ్లు జరదాతో గారకట్టి ఉచ్చుల దొడ్లల్లో కిళ్లీ ఉమ్ములు వుమ్మగా రంగు మారిన రాళ్లలా వున్నాయి. వాళ్ల పాదాలు చేతులు నాచుపట్టి రంగుమారి గతుకులు పడ్డ నాపరాళ్లలా వున్నాయి. వాళ్ల ఒంటిని స్టీలు సామాన్లవాడు పది రూపాయలకమ్మిన చవకరకం నైలెక్స్ చీరలున్నాయి. వాళ్ల జడల్లో వారిలాగే వాసనలేని ఎండిన పూలున్నాయి. వాళ్లందరి ముందూ ఎవరూ చెప్పకపోయినా నాయకురాలు అన్నట్టు భారీగా, బందోబస్తుగా వున్న ఆమె

వుంది. వాళ్ల శరీరాల్లోంచి కండలు వేలాడుతున్నాయి. వీళ్ల తిండిలో సగం వాటా తనదేనన్నట్టు భారీకాయంతో ఊరకుక్కల ముందు బలిసిన అల్సేషియన్‌లా వుంది. వాళ్లని అదిలిస్తూ అదమాయిస్తూ తను ముందుండి తన వెనక సైనికుల్ని నడిపించే సైనికాధికారిలా ముందు నడుస్తాందది. 'బాబ్బాబూ, నన్నట్టుకెళ్లి స్టేషనులో పెడతారా, కోర్టు కట్టుకొస్తారా, నా సంగతి తేల్చండి. యింత సాహసం చేస్తారా, మీ పని పడతా, మినిస్టరుగారి బావమరిది అండవున్న లాడ్జి పోరల్ని అట్టుకొస్తావా? మీ అందరికి శంకరగిరి మాన్యాలు పట్టేరోజు దగ్గర పడింది. అందుకే యీ పెడబుద్ధులు!' పోలీసులే దొంగలు, తనే ఓ పోలీసాఫీసరన్నట్టు దర్జాగా, ఠీవిగా తలెగరేసి నడుస్తాంది.

కోర్టులో ఇలాంటి సీనులన్నీ మామూలేనన్నట్టు ఎవరూ తలలు తిప్పి చూడలేదు. జరిగే తంతు నల్లకోట్లేసుకున్న లాయర్లకే కాదు, జనానికీ తెలుసు! పట్టుకొచ్చి జరిమానా వేస్తారు. నీతులు చెప్పి మళ్లీ యిలాంటి పనులు చెయ్యొద్దంటారు జడ్జిగారు. జరిమానా యజమానురాలు కట్టేస్తుంది. జడ్జి మహాఘటికుడయితే ఓ నెలరోజులు సెల్లో పడేసే శిక్ష వేస్తాడు. దానికి ముందే బెయిలులో ఏ ఛోటానాయకుడో, ఏ గ్యాంగులీడరో, ఏ రౌడీషీటరో వచ్చి విడిపించేస్తారు. అసలు సాధారణంగా పోలీసులు వాళ్ల మామూళ్లు వాళ్లకు ముడ్తున్నన్ని రోజులూ యిలాంటి కేసుల జోలికీ పోరు. ఎప్పుడో ఏ నీతి, నిజాయితీ, నిక్కచ్చి ఆఫీసర్ వస్తే రెయిడ్ జరుగుతుంది. కాదంటే ఏ పేపరులోనో ఫలానా లాడ్జీల్లో యిలాంటి అవినీతి దంధాలు జరుగుతున్నాయని ఏ రిపోర్టరో ఆరాతీసి పేపర్లో రాస్తే వాళ్లెంత స్ట్రిక్టో, నిజాయితీయో చూపించడానికి యిలాంటి కేసులు పట్టుకుంటారు. నిన్న పేపర్లో ఫలానా మినిస్టరు బావమరిది లాడ్జిలో బాహాటంగా యీ పనులు జరిపిస్తున్నాడంటూ వార్త రావడంతో, పోలీసులు రంగంలోకి దిగక తప్పలేదు ఆ రిపోర్టరుని, ఆ పేపరుని కోపంతో ఏం చెయ్యలేక వాళ్ల ప్రతాపం ఆడవాళ్ల మీద చూపించి, నాలుగు తన్ని లాక్కొచ్చి సెల్లో పడేసి పొద్దుట కోర్టులో హాజరు పరిచారు.

ఆ రోజు జడ్జి విశాలాక్షి. ఆవిడ చాలా నిజాయితీగా, నిర్భయంగా తీర్పులు చెప్తుందని పేరుంది. జడ్జిగా మంచిపేరుంది. కర్మ కాలి యీవిడ పాలపడ్డాం అనుకుంది నాయకురాలు నాగులమ్మ. తిట్టవలసిన తిట్లు, పెట్టవలసిన గడ్డి అంతా నాగులమ్మకే పెట్టింది జడ్జి. ఆవిడకి తెలుసు యీ ఆడవాళ్లంతా గతిలేక ఆమె పంచన చేరిన రకం అని. పేరుపేరున అందరికి ఈ నీచమైన బతుకు వదిలి కాయకష్టం చేసుకుని గౌరవంగా బతకమని హితవు చెప్తూ జరిమానా విధించింది జడ్జి విశాలాక్షి.

'నాకు జరిమానా వద్దు జడ్జిగారు, జైల్లో పెట్టించండి, మీ కాళ్లకి దండం పెడతాను' అందులోంచి ఓ అమ్మాయి అరిచింది. 'జడ్జిగారు మీకు పుణ్యం వుంటుంది, నాకు జైలు శిక్ష వేయండి. ఈ జరిమానా కట్టిన నష్టాన్ని పూడ్చుకుందుకు మా ఆంటీ మరో యిద్దర్ని రోజుకి ఎక్కువ పంపిస్తుంది మా దగ్గరికి. ఆ శిక్ష కంటే జైలు శిక్ష నయం నాకు జరిమానా వద్దు జడ్జిగారు' దండం పెడుతూ ఏడుస్తూ అంది.



కోర్టు హాల్లో ఓ క్షణం నిశ్శబ్దం. ఆ వెంటనే కలకలం. 'ఆర్డర్, ఆర్డర్' అంది జడ్జి తేరుకుని ఆశ్చర్యంగా ఆ అమ్మాయి వంక చూసింది. 'నీవేదన్నా చెప్పదలిస్తే అక్కడ నిల్చుని చెప్పు' అందావిడ.

ఆ అమ్మాయి బెదిరిన లేడికూనలా చూస్తూ బోనెక్కింది. మళ్లీ దండం పెట్టింది. మళ్లీ జైల్లో పెట్టించమని వేడుకుంటూ ఏడుస్తూ చేతులు జోడించింది. ఆ అమ్మాయి అక్కడున్న అందరికంటే కాస్త భిన్నంగా వుంది. పూర్తిగా వడలని, ఎండని, ముదరని గిడసబారని వంకాయిలా వుంది. కాస్తో కూస్తో యింకా ఆ మొహంలో జీవం వుంది. బతుకు మీద ఆశ, తీపి యింకా ఆ కళ్లల్లో కనిపిస్తున్నాయి. నేలరాలిపడినా యింకా పూర్తిగా పాదాల కింద పడి నలగని పువ్వులా వుంది.

'నీకెందుకు జైలుశిక్ష కావాలంటున్నావు. జైలుశిక్ష సరదాగా వుందా?' జడ్జి కాస్త అనుమానంగా చూస్తూ అడిగింది.

'బయట ఈ కుళ్లు బతుకు కంటే జైలేనయం జడ్జిగారు. మీకు కట్టిన జరిమానా నష్టం వసూలయే వరకూ మరిద్దరి ముగ్గురికి మేం వొళ్లప్పగించాలి. కుళ్లువెధవలు, చెమటకంపు, గబ్బుకంపు, పాచికంపు, తాగుడుకంపు వెధవలు, వొళ్లంతా రోగాలంటించుకున్న వెధవలు. చేతిలో పాతిక రూపాయిలు పట్టుకువచ్చిన ప్రతి వెధవకీ మేం వొళ్లప్పగించాలి. దున్నపోతుల్లా వొళ్లంతా కుమ్మే వెధవల్ని మొహాన నవ్వు పులుముకుని వొళ్లు పుండయినా భరించాలి. ఆ నరకం కంటే జైలు నయం. యింత తిండి పడేస్తారు, ఏదో రకం చాకిరీ చేస్తే రాత్రిళ్లు హాయిగా నిద్రపోవచ్చు నిశ్చింతగా.' ఆవేశంగా గబగబ ఎవరో తరుముకొస్తున్నట్టు పాఠం అప్పజెప్పినట్లుంది.

'మరి అంత యిష్టం లేనిదానివి అక్కడెందుకుండడం, బయటకి వచ్చి ఏదో కష్టం చేసుకని బతకరాదా?'

'ఆ నరకంలోంచి

## క్షేత్రయ్య

*(క్రీ.శ. 17వ శతాబ్ది)*

తన 'మొవ్వ గోపాలపదముల' కింకిణీధ్వనులతో తెనుగు ప్రపంచాన్ని మాత్రమే కాదు, యావత్కర్ణాటక సంగీతప్రపంచాన్నీ సమ్మోహపరచిన, పరచుమన్న మధుర వాగ్గేయకారుడు క్షేత్రయ్య. కృష్ణాజిల్లోలోని మొవ్వ గ్రామంలో ఆయన జన్మించారు. అక్కడ వేంచేసివున్న 'మొవ్వగోపాలుడు' ఆయన ఇష్టదైవం. 'క్షేత్రయ్య' అన్నది ఆయన అసలు పేరు కాదు. క్రీ.శ. 1630 ప్రాంతంలో తంజావూరు పాలకుడైన రఘునాథనాయకుని కొలువులో ఆయన ప్రవేశించినప్పటికే జన్మనామం మరుగై 'క్షేత్రజ్ఞ' అనే పేరు కలిగింది. దానికే 'క్షేత్రయ్య' అనే పర్యాయరూపం వాడుకలో వచ్చింది.

క్షేత్రయ్యకు ముందే తాళ్లపాక అన్నమయ్యకృషి వల్ల తెలుగుదేశంలో పదకవితకు సుస్థిరత ఏర్పడింది. క్షేత్రయ్య అన్నమయ్యను అనుసరిస్తూనే పురందరదాసు చూపెట్టిన పద్ధతిని కూడా గౌరవించి, అనుపల్లవికి కూడా అందులో స్థానం కల్పించారు. తన పదాలు అభినయానికి అనువుగా ఉండాలని క్షేత్రజ్ఞుని సంకల్పం.

విభిన్నరాగాలలో మొవ్వగోపాల ముద్రంతో ఆయన రచించన పదాలు అలంకారశాస్త్రాల్లో పేర్కొన్న వివిధ నాయికానాయక భావాలను అభినయంలో చక్కగా ప్రదర్శించటానికి అనువుగా ఉండి, నేటికీ తెలుగుదేశ నాట్యప్రపంచంలో ఆదరణ పొందుతున్నాయి.

బయటపడడమా.... ఓసారి కన్నుగప్పి పారిపోతే గూండాలచేత పట్టించి, కొట్టించి రెండు రోజులు తిండి పెట్టకుండా గదిలో తాళం పెట్టింది. నన్ను డబ్బిచ్చి కొంది కదా అంత తేలిగ్గా వదుల్తుందా?'

జడ్జి కోపంగా నాగులమ్మ వంక చూసింది. 'ఏమిటి ఆ అమ్మాయి చెప్పింది నిజమేనా?' హుంకరించింది.

"దొంగముండండి... అన్ని అబద్ధాలండి.. దిక్కూ మొక్కూ లేని లంజల్ని చేరదీసి తిండేట్టే తినమరిగి వొళ్లు కొవ్వెక్కి యిప్పుడిట్లా అంటారండి లంజముండలు."

"ఆర్డర్.... ఆర్డర్... యిది కోర్టు, నీ యిష్టం వచ్చినట్టు అసభ్యంగా అమర్యాదాగా మాట్లాడావంటే..." తిరస్కారంగా చూస్తూ అంది జడ్జి.

"యీళ్లందరిని అడగండి. ఆళ్లందిరికి తిండిచ్చి, బట్టిచ్చి, గాజులిచ్చి, పూలిచ్చి యింటినీడ యిచ్చి ఓ గూటికింద కోడిపెట్ట రెక్కలకింద దాచుకుని పిల్లల్ని రక్షించుకున్నట్టు యీ, దిక్కూమొక్కూ లేనివోళ్లని రక్షిస్తున్నానండి. నే లేకపోతే బజారుపాలై, పురుగుల్లా ఎదవ బతుకు బతికేవారండి' యీసడింపుగా అంది.

'మా మీద ప్రేమతోనేంటి చేస్తన్నావు. మా వొంటిమీద ప్రేమ, అది సరిగా వుంటే డబ్బులొస్తాయని తిండెట్టి, సోకులకి స్నోలు, పౌడర్లు, సెంట్లు, పూలు యిస్తావు' కసిగా అంది ఆ అమ్మాయి.

జడ్జి సాలోచనగా చూసి 'నీకు నీ వాళ్లెవరూ లేరా? అసలు యీమె గుప్పెట్లోకి ఎందుకొచ్చావు?' కుతూహలంగా అడిగింది.

'జడ్జిగారూ, ఈ జీవితంలోకి కావాలని ఎవరూ రారండి. యిక్కడున్న అందరినీ అడగండి, ఒక్కొక్కళ్లవి ఒక్కొక్క కథలు. పరిస్థితులు లాక్కొస్తాయండి.'

'ఏముంది, సినిమాలూ చూసి ప్రేమలనుకుని ఎవరినో నమ్మి మోసపోయి రావడం, తల్లితండ్రిని కాదని సినిమాల్లో చేరాలనే, నమ్మినవాడు గట్టెక్కిస్తాడనో వచ్చి నట్టేట్లో ముంచి పోయే వెధవల కథలేగా అందరివీ? నీదీ అంతే అనుకుంటాను.'

ఆ అమ్మాయి కాస్త రోషంగా చివ్వున తలెత్తి 'అందరివి అలాంటి కథలే అవక్కరలేదండి. బలవంతంగా రొచ్చులోకి లాగే కథలూ వుంటాయండి' దెబ్బతిన్నట్లుంది. 'నా కథ చెప్పమంటారా. ఇక్కడే చెప్పనా. చెపితే యిక్కడుండే మగాళ్లంతా సిగ్గుతో ఉరెట్టుకు చావాలి. ఆడాళ్లంతా సిగ్గుతో చితికిపోతారు. చెప్పనా, యిక్కడే చెబుతే, ఇలాంటివి వింటేనన్నా మీ సభ్యసమాజానికి నాలాంటివారికి జరిగే అన్యాయాలు అర్థమవుతాయి.' ఉద్రేకంగా అంది.

జడ్జి చెప్పమన్నట్టుగా తల ఊపింది.

'జడ్జిగారూ... పెద్దమనిషినవకుండానే తల్లినైన ఘనచరిత్రనాది.." మొదలుపెట్టింది.

'అమ్మా... నా పొట్టలో చేపపిల్లలా ఏదో కదులుతూందే' పన్నెండేళ్ల రేణుక అంది.

ఉడుకుతున్న అన్నంగిన్నెకింద చితుకులు తోస్తూ 'అన్నం వార్చి పెడతాలే, ఆకలికి పేగులు అరుస్తుండయి కాబోలు' చాలా తేలిగ్గా అంది జయమ్మ.

'అదికాదే... ఆకలికాదే అమ్మా. చేపపిల్లలా యిటు నిండి అటు, అటు నిండి ఇటు తిరుగుతోందే.'

'నీ బొంద చేపపిల్ల తిరగడమేంది. పో...' తల్లి హేళనగా అంటూ ఉల్లిగడ్డలు తరగడం మొదలెట్టింది.

మరో నాలుగురోజులు పోయాక పెరట్లో తడికల దడి చాటున స్నానం చేస్తున్న రేణుక 'అమ్మోయ్... ఇటు రావే. అమ్మోయి...' అంటూ కేకపెట్టింది.

జయమ్మ చేస్తున్న పని ఆపి ఏదో అనుమానం తోచి కూతురి దగ్గరకెళ్లింది. పిల్లది పెద్దమనిషైంది గాబోలు, భయపడి అరిచింది గాబోలన్న అనుమానం వచ్చింది.

'అమ్మోయ్, యిక్కడనించి పాలొస్తున్నాయే. రెండుసార్లుకే రాయే.' బిక్క మొహం పెట్టి అంది.

జయమ్మ తెల్లబోయింది. 'పాలురావటం ఏటే?'

'కావాలిస్తే చూడు' రొమ్ము నొక్కి చూసింది.

తల్లి గాభరాగా చూసింది. ఏం అర్థం కాలేదు. పిల్ల సమర్తాడిందేమో అనుకుంటే యిదేమిటి పాలురావడం... పిల్లకి పన్నెండు నిండాయి. పిల్ల వొళ్లు చేసి నిగారింపు వచ్చి రొమ్ములు నిండుకొస్తున్నాయి. యివాళో రేపో సమర్తాడుతుందనే అనుకుంది. పెద్దమనిషయేముందు యిట్లా పాలుపడ్తాయా. ఎప్పుడూ వినలేదే. కూతురి వంక చూసింది అనుమానంగా సాలోచనగా.

'సాయంకాలం డాక్టరమ్మ దగ్గరెళ్లి అడుగుదాంలే. ఏటే నాకేం తెలియదు యిట్టా పాలెందుకొస్తాయి చెప్మా' అనుకుంటూ 'బట్టలేసుకో సాయంకాలం డాక్టరమ్మ దగ్గరికెడదాం, అడుగుదాంలే' అంది.

000

'మీకీ జన్మలకి బుద్ధులు రావు. పదేళ్ల పిల్లలకి పెళ్లిళ్లు చేస్తారు. పన్నెండేళ్ల పిల్లలకి కడుపులు, పిల్లలు, గవర్నమెంటు ఊరికే చదువులు చెప్పించినా చదువుకోరు. కొంపమునిగినట్టు పదేళ్లకి పెళ్లిళ్లు చేస్తారు. పన్నెండేళ్ల పిల్ల అదేపిల్ల దానికి మరోపిల్ల అంతే, తల్లులు, పిల్లలు ఎంత అరోగ్యంగా ఉంటారు. వాళ్ల శరీరాలు, మనసులు

## శ్రీ కృష్ణదేవరాయలు

(క్రీ.శ. 1489-1530)

విజయనగరరాజ్యపాలకులందరిలోకి అత్యంతసమర్థుడుగా కీర్తి గడించిన రాజేంద్రుడు. పూర్వ-పశ్చిమ-దక్షిణ సముద్రాధీశ్వరుడు, సాహితీసమరాంగణ సార్వభౌముడు, కళాపిపాసి, కవి, కవి-పండితపోషకుడు, తెలుగుభాష గొప్పతనాన్ని గుర్తించి పోషించిన రసజ్ఞుడు శ్రీ కృష్ణదేవరాయలు. ఆంధ్రభోజబిరుదాంచితుడు.

విజయనగరంలో తుళువవంశీయుల పాలనను నెలకొల్పిన నరసనాయుని రెండవ కుమారుడు. క్రీ.శ. 1509లో కృష్ణదేవరాయలు విజయనగరసింహాసనం అధిరోహించాడు. సమరాంగణసార్వభౌముడైన రాయలు తన



మంత్రి తిమ్మరుసు ధీశక్తి సాయంతో తిరుగుబాటుదారులను అణచివేసి రాజ్యాన్ని ఎదురులేకుండా పాలించాడు.

దక్షిణభారతానికి ఏకచ్ఛత్రాధిపత్యం వహించిన శూరశిఖామణి ఆయన. సంస్కృతాంధ్రాలలో సమాన ప్రతిభావ్యుత్పత్తులతో కావ్యరచన కావించిన రాజకవి. ఆంధ్రకావ్యం 'ఆముక్తమాల్యద' ప్రౌఢప్రబంధాలలో ఒకటి. అల్లసాని పెద్దన, నంది తిమ్మన, మాదనగారి మల్లన మొదలైన ప్రసిద్ధాంధ్ర కవులు ఆరాజన్యుని సభనలంకరించి, మనుచరిత్ర, తదితర రసవత్తరప్రబంధాలను వెలయించారు. ఆంధ్రకవితాపితామహుడైన పెద్దన కాలికి ఆ ప్రభువు గండపెండేరం తొడిగి, అతడెక్కిన పల్లకిని స్వయంగా భుజాన ఎత్తుకొన్నాడు.

కృష్ణరాయల పరిపాలనలో విజయనగర రాజ్యప్రజలు సుఖసంపదలతో, ధర్మాభిరతితో ఆదర్శపౌరులై విలసిల్లారు.

ఏం ఎదుగుతాయి? మీరీ జన్మకి మారరు!' తలవాచేట్టు చివాట్లు పెట్టసాగింది డాక్టరమ్మ రేణుకని లోపలకి తీసుకెళ్లి పరీక్ష చేశాక.

జయమ్మ తెల్లపోయిచూసింది. 'దానికి పెళ్లేంటమ్మా. పెళ్లి కాలేదు యింకా' అంది డాక్టరు అన్నది అర్థంకాక.

డాక్టరు కోపంగా చూసి 'ఓహో, పెళ్లి కాకుండా పన్నెండేళ్లకే కడుపు తెచ్చుకుందా, పన్నెండేళ్లకే ప్రేమలు, నడుపుతారా?' తిరస్కారంగా, హేళనగా అంది.

జయమ్మ యింకా తెల్లపోయిందీసారి. కాస్త పౌరుషం వచ్చింది డాక్టరమ్మ అలా తిట్టేసరికి. 'ఏంటండి, నా కూతురు సమర్తాడనేలేదు పెళ్లేకాలేదు. కడుపంటారేంటి?' రోషంగా అంది.

ఈసారి డాక్టరు తెల్లబోయింది. 'ఏమిటీ, యీ పిల్ల పెద్దమనిషి కాలేదూ?' అంది ఆశ్చర్యంగా.

'నేదమ్మగారూ.'

'అదేంటి, పిల్లకి ఆరో నెల వచ్చింది. కడుపులో బిడ్డ తిరుగుతోంది. స్పష్టంగా తెలుస్తూంటే. కడుపుసాగింది. చూస్తేనే తెలుస్తూంది' అంది అనుమానంగా చూస్తూ.'

'సత్తెవమాణంగా యింకా పిల్ల పెద్దమనిషి కానేదమ్మా. పిల్లల సమర్తాడే వయసు వచ్చింది. అందుకే పిల్లకి నిగారింపు వచ్చింది. వొళ్లు చేసింది అనుకున్నాను. యివాళ పొలుకారాయి అంటే సమర్తాడే ముందు అలా వస్తాయా అని అడగాలని వచ్చానంతే' అంది జయమ్మ ఆరాటంగా.

డాక్టరమ్మ సందిగ్ధంలో పడింది. తన డైగ్నోస్ తప్పా? అంత స్పష్టంగా పిల్ల తిరుగుతున్నట్టు అనిపించింది. హార్ట్ బీట్ వుంది. మరోసారి లోపలికి తీసికెళ్లి అన్ని పరీక్షలు మళ్లీ మళ్లీ చేసింది. స్పష్టంగా గర్భిణి అన్నది తెల్సినా అనుమాన నివృత్తికోసం స్కానింగ్, యూరిన్ టెస్ట్ రాసిచ్చింది. రిపోర్టులు తీసుకుని మళ్లీ రమ్మంది. స్కానింగ్‌లో స్పష్టంగా బిడ్డ తెలిసింది. అన్ని రిపోర్టులు పాజిటివ్ వచ్చాయి. తన కొలీగ్‌ని కూడా పిలిచి రిపోర్టులు చూపించి రేణుకని మళ్లీ ఆవిడ చేత పరీక్ష చేయించింది. ఆరునెలల గర్భిణి అని తేలాక యిద్దరు డాక్టర్లు నిర్ధారణకి వచ్చారు. "చూడు జయమ్మా, యి అమ్మాయి ఆరునెలల గర్భిణి అన్నదానిలో ఏ అనుమానం లేదు. అయితే పెద్దమనిషి కాకుండా గర్భం ఎలా వచ్చిందంటే. చూడు మన ఆడవాళ్లలో నెలసరికి కొన్ని రోజులముందు ప్రతినెల ఓ అండం విడుదల అవుతుంది. ఆ అండం విడుదలైనపుడు మగాడు కలిస్తే అండం ఫలిస్తే గర్భం వస్తుంది. గర్భం రానపుడు మళ్లీ నెలసరి వస్తుంది గదా. నీ కూతురు పెద్దమనిషి కాకముందు కొన్ని రోజుల ముందు అండం విడుదలైంది. ఆ అండం గర్భం అయిందంటే ఎవరో మగాడితో కలిసుండాలి. అందుకే గర్భం వచ్చింది. మగాడు కలియకపోతే అండం పొదగబడక పెద్దమనిషయ్యేది. తెల్సిందా? యిప్పుడు దాన్ని అడుగు వాడెవడో. పిల్లతో కల్సినవాడేవడో. అది ఆ సంగతి ఎందుకు దాచిందీ గట్టిగా నిలేసి అడుగు. యిప్పుడు నీ కూతురికి పెళ్లికాలేదు. కడుపొచ్చింది, దానికి కారణం ఎవరో చూసి వాడ్ని పిలిచి ;మొట్లుపెట్టి నయానో భయానో వొప్పించి పెళ్లి చెయ్యండి. ఆరునెలలు వచ్చాయి. అబార్షన్‌కి కూడా వీలుకాదు' డాక్టరు విడమరిచి వివరించింది.

జయమ్మ లబోదిబోమంది. తన నెత్తి బాదుకుంది. పక్కనున్న కూతురి నెత్తిబాది 'ఎంత గుడిసేటిముండవే, ఎవడితో తొంగున్నావ్


MFkhan
Since 1940
People Say We have the best wardrobe in the city for Men
Men's Shop
Since 1984
DIGJAM
Since 1995
MFK
HAS NOW INTRODUCED
Reid & Taylor
BOND WITH THE BEST
2001
Tamarind
the flavour you wear
2001
First Exclusive Show Room in Andhra
Faiz Manzil, Dabagardens,
Visakhapatnam. Tel : 745616
Fax : 565658,
E-mail : mfkhan1@sancharnet.in

## త్యాగయ్య

(క్రీ.శ. 1767-1847)

కర్ణాటక సంగీతసంప్రదాయానికి అసమానప్రశస్తిని చేకూర్చిన మహావాగ్గేయకారుడు, శ్రీ రామభక్తాగ్రణ్యుడు, మహర్షి త్యాగయ్య.

శొంఠి వెంకటరమణయ్య వద్ద త్యాగయ్య సంగీతం అభ్యసించాడు. త్యాగయ్యకు కొన్ని సందేహాలు నివృత్తి కానందున నారదుడే ప్రత్యక్షమై ఆ సందేహాల నివారణకు 'స్వరార్ణవమ్' అనే గ్రంథాన్నిచ్చి అంతర్హితుడయ్యాడు. రామ తారకమంత్రజపంతో త్యాగయ్యకు శ్రీరామసాక్షాత్కారం కలిగింది. అప్పటినుండి ఆ దేవుని స్తుతిస్తూ కీర్తనల రచనకు త్యాగయ్య పూనుకొన్నాడు.



'నమో నమో రాఘవాయ' అన్నది త్యాగయ్య మొదటి సంకీర్తన.

ఉంఛవృత్తిని స్వీకరించి జీవితాన్ని గడుపుకొంటూ భక్తివరవశుడై, రామసన్నిధానం అనుభవిస్తూ శ్రీరామునితో ముచ్చటలాడుకొన్నట్లే తన కృతులను భక్తి తన్మయత్వంలో పాడుతూ రచించడమేగాక. ఆ కృతులలో సంగతి అనే ప్రక్రియను సృష్టించిన మహాస్రష్ట, మహాద్రష్ట త్యాగయ్య.

వీరి కృతులు ఒక్కొక్కటి ఒక్కొక్కసంగీత ప్రబంధము. ప్రాణం పోసుకున్న సజీవసంగీతశిల్పాలు. వీరి కృతులలో ప్రముఖంగా ఘనరాగ పంచరత్నకృతులు ఖండాంతరఖ్యాతిని పొందాయి.

త్యాగరాజు, తన కృతుల ద్వారా తీయని తెలుగభాషలో ఉపనిషత్సారం చొప్పించాడు. అందుచేతనే వీరి కృతులు 'త్యాగోపనిషత్తులు'గా ప్రసిద్ధిగాంచాయి. త్యాగయ్య కొన్నివేల కృతులు రచించినా, నేడు ప్రచారంలో ఉన్నవి వేయికృతులు మాత్రమే!

ఆయన రచించిన 'ప్రహ్లాద భక్తివిజయము' భక్తిరసపూరితంగానూ, 'నౌకాచరితము' భక్తి-శృంగార-రసపూరితంగానూ వుండే సంగీతనాటకాలు.

సంగీతాకాశంలో త్యాగరాజు దినరాజు!

---

నంజా సెప్పవే, ఎప్పుడిదంతా జరిగిందే. ఆరునెలలముందు జరిగిందంటే, యిన్నాళ్లు నాకాడ ఈ రగస్యం దాచావా? అమ్మొ గుండెలు తీసిన బంటువే!'

తల్లి తిట్లని, కొట్టిన దెబ్బల్ని, డాక్టరు కడుపు అన్నమాటకి బెంబేలుపడి బెదిరిపోయి 'నాకేం తెలీదే అమ్మా. నాకేం తెలీదే.' అంది ఏడుస్తూ.

'నోర్ముయ్. అబద్ధాలాడావంటే చంపేస్తా... ఎవడితో తొంగున్నావే. ఎవడన్నా నిన్ను ఏదన్నా చేశాడా... చెప్పు!' మళ్లీ బాదింది.

'జయమ్మా. ఆగు. నేనడుగుతానుండు, అట్లా కొట్టకు.' డాక్టరు వారించింది. 'చూడు రేణుకా, ఆర్నెల్లకి ముందు ఏ మగాడన్నా నీవంటి మీద చెయ్యేసాడా. ఏమన్నా చేశాడా. సిగ్గుపడద్దు. భయపడద్దు చెప్పు.'

రేణుక బెదురుగా చూసింది.

'మామయ్య... మామయ్య...' భయంగా తల్లివంక చూస్తూ అంది.

'ఎవడూ శీనుగాడా ఆడి జిమ్మడ ...'

'నీవుండు జయమ్మా. చెప్పనీ ఆ అమ్మాయిని. చెప్పు రేణుకా, ఏం చేశాడు?'

'ఆర్నెల్లనాడు మిలట్రీనించి వచ్చిండు... అమ్మ నేదు ఆరోజు యింట్లో తమ్ముడు బైటాడుకుంటున్నాడు. మామయ్య నన్ను కౌగలించుకుని ముద్దెట్టుకున్నాడు. నేను తప్పించుకుంటుంటే నాకు వందరూపాయలు యిచ్చి పూసలు, గాజులు అవీ కొనుక్కోమన్నాడు.'

'అంతేనా. యింకేం చేశాడు?'

'నేను వద్దంటున్నా పరవాలేదు. ఎవరికి చెప్పకు ఏం చెయ్యను, ఏం పరవాలేదు. నీవంటే నాకిష్టం, ఎంతో బాగున్నావు. అంటూ తెగముద్దులు పెట్టుకున్నాడు. నా వొళ్లంతా తడిమాడు. ఏదేదో చేశాడు. మంచం మీద పడుకోబెట్టాడు. నేను లెచిపోతుంటే గట్టిగా పట్టేసుకున్నాడు. నా కళ్లు మూసేసాడు. ఇక్కడ చెయ్యేసిండు' రొమ్ములు చూపించింది.

'ఇంకా ఏం చేశాడు చెప్పు.'

రేణుక సిగ్గుపడుతూ... బెక్కుతూ... చిన్నగా ఏడుస్తూ చెప్పుకొచ్చింది. 'నన్నెవరికీ చెప్పద్దన్నాడు. అమ్మకి చెపితే తిడుతుందన్నాడు. నాకేం నే వెళ్లిపోతాను. నిన్ను తిడ్తుంది. పెద్దవాళ్లకి చెప్పకూడదన్నాడు. నేను డబ్బులు సంపాదించుకువస్తా, పెళ్లిచేసుకుందాం అన్నాడు.'

'మరి నీవు గట్టిగా అరవాల్సింది విడిపించుకుని లెచిపెళ్లిపోవాలిగాని వూరుకుంటారా అని.'

'వద్దన్నానండి. దండం పెట్టానండి. ఏం పరవాలేదు. ఎవరికీ చెప్పకూ అంటూ ఏదేదో చేశాడండి.'

డాక్టర్లు యిద్దరూ మొహాలు చూసుకున్నారు. 'చూడు జయమ్మా. యిప్పుడింక చేసేదేం లేదు. నీ తమ్ముడ్ని పిలిపిచి నయానో భయాన్నో వప్పించి పెళ్లి చెయ్యండి, లేదంటే యింకో ఊరెక్కడి కన్నా తీసుకెళ్లి పురుడుపోయించి పరువు కాపాడుకోండి.'

'ఆడి జిమ్మడ. ఆ సచ్చినాడు ఎక్కుడున్నాడో. ఎడ్రసు కూడా లేదు మా దగ్గర. నేనేం చేయను దేముడో, మీ అయ్యకి తెలిస్తే నిన్నూ నన్నూ సంపుతాడే ముండకానా!' ఏడుస్తూ తిట్లని లంకించుకుంది.

'చూడు జయమ్మా, కడుపు చించుకుంటే కాళ్ల మీద పడ్తుంది. చిన్నపిల్ల తెలీని వయసు. మగాడినించి వచ్చే ముప్పు తెలీనీ అమ్మాయి. మామయ్య అని, వంద రూపాయలకి పూసలకి, గాజులకి లొంగింది. మీతో చెబ్తే తిడ్తారని ఊరుకుంది. అందుకే ఆడపిల్లలకి కాస్త జ్ఞానం వచ్చిందగ్గిరనించి తల్లులు చెప్పాలి జాగ్రత్తలు, మగాడ్ని దగ్గిరకి రానీయరాదని, వంటరిగా చిక్కరాదని, ఏం చేసినా అరవాలని మగాడి మంచిమాటలకి లొంగరాదని. యిప్పుడింక దాన్నెంత కొట్టినా ఏం ప్రయోజనం? వెళ్లు నీ మొగుడికి చెప్పి నీ తమ్ముడిని రప్పించే ప్రయత్నం చెయ్యండి.'

ఏడ్చుకుంటూ తల్లీ, కూతురు వెళ్లారు.

'తరువాత?' అంది జడ్జి కుతూహలంగా చూసి అంది.

రేణుక అదోలా నవ్వింది. 'తరువాత ఏం చెప్పాలి డాక్టరుగారూ. మామయ్య దొరకలేదు. నెలలు నిండుకొస్తుంటే హైదరాబాద్ పెద్దమ్మ వాళ్లింటికి పంపించారు. నా మెడలో పసుపుతాడు కట్టి పెళ్లి అయింది మొగుడు సైన్యంలో వున్నాడన్నారు. పిల్ల పుట్టింది. చచ్చిందన్నారు. వుందో, ఊడిందో ఎవరేం చేశారో నాకు తెలియదు. తెల్సుకోవాలనిపించని వయసు. మరో ఆరునెలల్లో ఎవడినో వెతికి మూడు ముళ్లూ వేయించి చేతులు దులుపుకున్నారు. హైదరాబాదు కాపురం. వాడు ఆటోరిక్షా తోలతాడు. తాగుబోతు ఎదవ. తెచ్చిన డబ్బులు తాగి తందనాలాడి కాల్చుకుతిన్నాడు. తిండికి డబ్బియుడు, తాగొచ్చి

'స్వర్ణాంధ్రప్రభ' 50

నా వొంటిని చిత్రహింసలు పెట్టి ఆడుకుని ఆనందించేవాడు. పదమూడేళ్లదాన్ని, శృంగారం చట్టుబండలు ఏం తెలుస్తాయి. వాడు చెప్పినట్టు చెయ్యకపోతే చితకదన్నేవాడు. సిగరెట్టు వాతలు పెట్టేవాడు. వాడికి నేను పెద్దమ్మ యింట్లో వుండి పిల్లని కన్నది చూసిన వాళ్లెవరో చెప్పారు. మోసం చేశామని యింకా బాధలు పెట్టాడు. తింటున్న అన్నంలో నీళ్లు పోసేవాడు. కడుపొస్తే కడుపు మీద తన్నాడు. కడుపు పోయింది. ఏడాది ఆ నరకం అనుభవించాక పక్కింటికి చుట్టపుచూపుగా వచ్చిన కుర్రాడు జాలి చూపిస్తే నమ్మాను. పెనం మీద నించి పొయ్యిలో పడ్తున్నానన్నది తెలీని వయసు. ఆ కష్టాలు తప్పితే చాలనుకున్నాను. తల్లీ, తండ్రీ చచ్చారో, బ్రతికారో పట్టించుకోలేదు. చిన్నపాటి ఆలంబన దొరకగానే మరో ఆలోచన లేకుండా అతనితో వెళ్లిపోయాను. ఓ రెండు నెలలు నిజంగానే ప్రేమ, అనురాగం ఎలా వుంటాయో చవి చూశాను. పెళ్లిలేని బంధం. మూన్నాళ్ల ముచ్చటే అయింది. మోజు తీరింది. బరువయ్యాను. వదుల్చుకునే దారులు వెతికి, పెళ్లి కుదిరింది పెద్దవాళ్లు ఒప్పుకోరు నిన్ను అంటూ వదిలిపోయాడు. ఏడుస్తున్న నన్ను ఓ ముసలమ్మ ఒక యింట్లో పనికి కుదిర్చింది. గొప్పింటివాళ్లు, పనిపాట పిల్లల్ని చూసుకుంటూ హాయిగా గడిచిపోయాయి రోజులు. మగాడి పోరు లేదు హాయిగా నీడపట్టున కడుపు నిండా తిండి దొరకబోదా అనుకున్న ఆనందం మూడురోజుల ముచ్చటే అయింది. అమ్మగారు లేని సమయం చూసి అయ్యగారు నన్ను వాటేసుకున్నారు. చూడకూడని అమ్మగారి కంటబడనే బడింది ఆ దృశ్యం. అనాల్సిన అయ్యగారిని ఏమనకుండా నన్ను తిట్టి తరిమేసిందది. మళ్లీ బతుకు రోడ్డెక్కింది. రోడ్డున పడిన వొంటరి ఆడదాని జీవితం నలుగురి చేతుల్లో నలిగి ఆఖరికి యీ పడుపువృత్తిలోకి దింపింది. ఎవరో రెండువేలకి అమ్మిపోయాడు ఈమెకి. అప్పటినించి ఎంతమంది చేతుల్లో నలిగానో లెక్క నాకే తెలియదు. రెండుసార్లు పారిపోవాలని ప్రయత్నించితే గూండాలతో పట్టించి కొట్టి, తిండిపెట్టకుండా గదిలో తాళం పెట్టింది. దాంతో ఆ ప్రయత్నం మానాను. బయటికెళ్లినా యింతకంటే మంచి జీవితం నాలాంటి వారికి దొరకదని అర్థం అయ్యాక ఈ నరకంలోనే బతకడం నేర్చుకున్నాను. జడ్జిగారూ. నేనేకాదు. యిక్కడున్న ప్రతి ఆడపిల్ల వెనక యిలాంటి కథలే వుంటాయి. బలవంతంగా యీ జీవితంలోకి నెట్టబడి, బయటపడలేక బతుకీడ్చేవారే అందరూ. మీకు దండం పెడతా, మమ్మల్ని జైల్లో పెట్టండి. విడుదలయ్యాక మాలాంటి వారిని ఆదుకునే వారెవరన్నా వుంటే వారిదరి చేర్చండి!' కన్నీరు కారుతుండగా అంది రేణుక.

పట్టుమని పదహారేళ్లులేని ఆ పిల్ల కథ జడ్జిని కదిలించింది. ఆలోచనలో పడింది.

జడ్జిమెంటు రాసింది. జరిగిన దానిలో రేణుక తప్పులేదనీ, నాగులమ్మ తప్పిదానికి ఆమెని శిక్షించక్కరలేదనీ రాసింది. ఆ అమ్మాయికి పునరావాసం కల్పించే బాధ్యత తనే తీసుకున్నట్టు పోలీసులకి చెప్పింది.

**000**

జడ్జిగారింటి ముందు కారాగింది. రేణుకని వెంటబెట్టుకుని పెరటివైపు దారితీసింది విశాలాక్షి. అంతకు ముందు రోజు రేణుకని ఓ నర్సింగుహోముకు తీసుకెళ్లి అక్కడ డాక్టరుచేత ఆమెకి అన్నిరకాల పరీక్షలు, టెస్ట్‌లు చేయించి ఏ రోగాలు లేవని నిర్ధారణ చేసుకుంది.

"రేణుకా, చూడు ఈ బాత్‌రూమ్‌లో నూనె, పిండి, కుంకుళ్లు వున్నాయి. నీవు పాతజీవితాన్ని మర్చిపోవడానికి ముందు నిన్ను నీవు శారీరకంగా, మానసికంగా ప్రక్షాళన చేసుకో. ఇన్నాళ్లుగా నీ వొంటిని అంటిన మాలిన్యాన్ని నలుగుపెట్టుకుని, తలారా స్నానం చేసి కడుక్కో. ఇదిగో ఈ కొత్తబట్టలు తొడుక్కో. నీ పాతజీవితానికి గుర్తుగా విడిచిన బట్టలు ఈ బయటపడేసి అగ్గిపుల్ల వెలిగించు. స్నానం అయ్యాక యీ బాల్చీలో తులసాకులు, వేపాకులు, పసుపు వేసిన నీళ్లతో మరోసారి స్నానం చేసి ప్రక్షాళన చేసుకో. యిదిగో యీ తులశమ్మ దగ్గిర స్నానం చేశాక దీపం వెలిగించి మనసు ప్రక్షాళన చేసుకొని, లోపలికిరా. ఈ రోజునుంచి నీ పాతజీవితం మరిచిపో. చదువుకో, లేదంటే ఏదన్నా పని నేర్చుకో. నీ కాళ్లమీద నీవు నిలబడే అర్హత సంపాదించుకోడానికి నే సాయంచేస్తా. యీ యింట్లో నేను ఒక్కర్తినే వుంటాను. ఇది నీ ఇల్లు అనుకో. ఈ నాటినుంచి నీ బాధ్యత నాది!" అంది విశాలాక్షి అభిమానంగా.

స్నానంచేసి కొత్త కాంతితో... వొంటికేకాక మనసుకు పట్టిన మకిలీ పోయిన భావనతో విశాలాక్షి చెప్పినట్లుగా కుడికాలు ముందుపెట్టి లోపలికి అడుగుపెట్టింది. ఓ పవిత్ర దేవాలయంలోకి అడుగుపెట్టిన భావన. భగవంతుని ముందు మొకరిల్లినట్టు విశాలాక్షి పాదాలకి తల ఆనించింది.

ఓ మంచిపని చేసేందుకు శ్రీకారం చుట్టిన అనుభూతితో మనసు నిండిపోగా బుజాలు పట్టుకు లేవదీసింది విశాలాక్షి.

ఎన్నాళ్లుగానో చీకటిలో మగ్గిన మనిషికి చిన్నపాటి వెలుగుయిచ్చే అనుభూతి ఆమెది ఆ క్షణాన.

■

## చిదంబరరహస్యం

*'వందేమాతరం' ఉద్యమంలో ఒక మహానాయకుడైన బిపిన్‌చంద్రపాల్ బడిపంతులుగా జీవితాన్ని ప్రారంభించాడు. ఆ ప్రారంభం దక్షిణాదిని బెంగళూరులో. బ్రహ్మమతాభిమానులు నడుపుతున్న అక్కడి ఒక హైస్కూల్‌కు హెడ్మాస్టర్‌గా 1881లో ఆయన వచ్చాడు. దక్షిణాది భాషలలో ఒక్కటైనా తెలియనందున ఆయన మొదట్లో కొంత ఇబ్బందిపడక తప్పింది కాదు.*

*ఉద్యోగానికని వచ్చిన రెండవరోజే ఆయనకు ఒక చిత్రమైన అనుభవం కలిగింది. ఆ నాడు ఇంకా తెల్లగా తెల్లవారక ముందే ఎవరో ఆయనను పేరు పెట్టి చనువుగా పిలుస్తున్నట్టు వినిపించింది. నిద్ర నుంచి దిగ్గున లేచి తలుపు తీసుకుని వీధిలోకి వెళ్లాడు. అక్క డెవ్వరూ లేరు. కాని, మరొక నిముషానికి మళ్లీ అదే పిలుపు. ఎటు చూచినా తనను చనువుగా పిలవగల వారెవ్వరూ కనబడరు. అయినా, మళ్లీ మళ్లీ అదే పిలుపు. కాసేపు దగ్గరి నుంచి, కాసేపు దూరం నుంచి. 'మొత్తంపై చిత్రంగానే ఉన్నదే!' అనుకుంటూ ఆయన బస లోపలికి వెళ్లిపోయాడు.*

*అయితే, మనస్సులో ఒక మూల ఈ సంగతి మెదులుతూనే ఉన్నది. ఆ సాయంత్రం ఒక బెంగళూరు మిత్రునితో బిపిన్‌చంద్రపాల్ ఉదయంజరిగిన సంగతి చెప్పగా, ఆయన పక్కున నవ్వి "అది మిమ్ము, పిలవడం కాదండీ! పాలమ్మి 'పాలో పాలు' అని కేకలు వేస్తూ వీధిని తిరిగింది" అని ఉదయం సంఘటనలోని చిదంబరరహస్యాన్ని విప్పి చెప్పాడు.*

*(బి.సి. పాల్ ఆత్మకథ ఆధారంగా)*